www.PapaCambridge.com

UNIVERSITY OF CAMBRIDGE INTERNATIONAL EXAMINATIONS
General Certificate of Education Advanced Level

**TELUGU** **9690/04**

Paper 4 Texts **October/November 2013**

**2 hours 30 minutes**

Additional Materials: Answer Booklet/Paper

*1608910288*

**READ THESE INSTRUCTIONS FIRST**

If you have been given an Answer Booklet, follow the instructions on the front cover of the Booklet.
Write your Centre number, candidate number and name on all the work you hand in.
Write in dark blue or black pen.
Do not use staples, paper clips, highlighters, glue or correction fluid.

Answer any **three** questions, each on a different text. You must choose **one** from Section 1, **one** from Section 2 and **one other**.
Write your answers in **Telugu** on the separate answer paper provided.
Dictionaries are **not** permitted.
You may **not** take set texts into the examination.
You should write between 500 and 600 words for each answer.
You are advised to divide your time equally between your answers.

At the end of the examination, fasten all your work securely together.
The number of marks is given in brackets [ ] at the end of each question or part question.

**ఈ సూచనలను ముందుగా చదవండి.**

మీకు సమాధాన పత్రం అందించబడితే దాని ముఖపత్రం మీది సూచనలను పాటించండి.
నిర్దేశించిన స్థలాలలో మీ సమాధాన పత్రాలన్నిటి మీద మీ పేరు, కేంద్రం సంఖ్య, అభ్యర్థి సంఖ్య రాసి నింపండి.
ముదురు నీలం లేదా నలుపు రంగు సిరా కలాలనే వాడండి.
స్టేపిల్సు, పేపరు క్లిప్పులు, హైలైటర్లు, గ్లూ లేదా చెరుపుడు ద్రవాలు వాడకండి.

**మొదటి విభాగంలో** ఒక ప్రశ్నను, **రెండవ విభాగంలో** ఒక ప్రశ్నను, **రెండు విభాగాల నుండి** మరొక ప్రశ్నను వేర్వేరు పాఠ్యాలకు చెందిన వాటిని ఎన్నుకొని, మొత్తం **మూడు** ప్రశ్నలకు సమాధానాలు రాయండి.
విడిగా అందించిన సమాధాన పత్రంలో మీ సమాధానాలను **తెలుగు**లో రాయండి.
పదకోశాలకు అనుమతి లేదు.
పాఠ్యగ్రంథాలను పరీక్ష గది లోకి తీసుకురా కూడదు.
మీరు రాసే ప్రతి సమాధానం 500 పదాలకు తగ్గకుండా, 600 పదాలకు మించకుండా ఉండాలి.
ఇచ్చిన కాల వ్యవధిని అన్ని ప్రశ్నలకు సమంగా విభజించుకొని సమాధానాలు రాయండి.

పరీక్ష రాయటం పూర్తి అయిన తర్వాత మీ సమాధాన పత్రాలను అన్నిటినీ ఒకటిగా గుదికూర్చి కట్టండి.
ప్రతి ప్రశ్నకు లేదా ప్రశ్నాంశానికి చివర [ ] కుండలీకరణం గుర్తుల్లో గుణాలు సూచించబడ్డాయి.

This document consists of **5** printed pages and **3** blank pages.

www.PapaCambridge.com

## విభాగం 1

**1** ***మొల్ల రామాయణము,*** బాలకాండము:

సీ. ద్రవిడ కర్ణాటాంధ్ర యవన మహారాష్ట్ర
రాజకుమారులు తేజమలరఁ
బాండ్య ఘూర్జర లాట బర్బర మలయాళ
భూప నందనులు విస్ఫూర్తి మీఱ
గౌళ కేరళ సింధు కాశి కోసల సాళ్వ
ధరణీశ పుత్రులు సిరి వెలుంగ
మగధ మత్స్య కళింగ మాళవ నేపాళ
నృప తనూభవులు సెన్నికకు నెక్క
తే. మఱియు నుత్కల కొంకణ మద్ర పౌండ్ర
వత్స గాంధార సౌరాష్ట్ర వంగ చోళ
రాజ్యముల నొప్పు ఛప్పన్న రాజ సుతులు
వచ్చి రక్కామినీ స్వయంవరమునకును.

ఉ. కొందఱు పల్లకీల, మఱి కొందఱు తేరుల, నందలంబులం
గొందఱు, కొంద ఱశ్వములఁ, గొందఱు మత్త గజేంద్ర సంఘమున్,
గొందఱు స్వర్ణ డోలికలఁ, గోరిక నెక్కి, నృపాల నందనుల్
సందడిఁ గాఁగ వచ్చిరి, బుజంబు బుజంబును ద్రోపులాడఁగన్.

వ. అట్టి సమయంబున

చ. గురు భుజ శక్తి గల్గు పది కోట్ల జనంబులఁ బంప, వారు నా
హరుని శరాసనంబుఁ గొనియాడుచుఁ బాడుచుఁ గొంచువచ్చి, సు
స్థిరముగ వేది మధ్యమునఁ జేర్చిన, దానికి ధూప దీపముల్
విరులును గంధ మక్షతలు వేడుక నిచ్చిరి చూడ నొప్పుగన్.

**(అ)** ప్రశ్న: ఈ పాఠ్యభాగంలోనూ, మీరు చదివిన పాఠ్యం ఆధారంగానూ కవయిత్రి సీతా స్వయంవర సందర్భాన్ని వర్ణించిన విధానాన్ని గురించి రాయండి. [25]

**లేదా**

**(ఆ)** ప్రశ్న: మొల్ల రామాయణంలోని మీరు చదివిన పాఠ్యంలో కవయిత్రి చూపిన కథాకథన చాతుర్యాన్ని గురించి రాయండి. [25]

© UCLES 2013

www.PapaCambridge.com



**2** **నన్నయ,** *ఆంధ్రమహాభారతము*, ఆదిపర్వము:

శా. ద్రోణాచార్యు పిఱుంద నొప్పి దృఢ హస్తుల్ బద్ధ గోధాంగుళి
త్రాణుల్ మార్గణ పూర్ణ తూణులు మహాధన్వుల్ కుమారుల్ తను
త్రాణోపేతులు రంగ మధ్యమున నంతన్ నిల్చి రుద్యద్గుణ
శ్రేణీ రమ్యులు ధర్మజ ప్రముఖులై జ్యేష్ఠాను పూర్వంబుగన్.

వ. అట్లు నిలిచి రక్త చందన దిగ్ధాంగులు, రక్త మాల్యాంబరాభరణులు, రక్త పతాకులు, రక్తాంత లోచనులై యాచార్యు ననుమతంబున.

సీ. అసి చర్మ కౌశలం బమరంగఁ జూపెడు
వారును దృఢసౌష్ఠవంబు లొప్పఁ
దమతమ నామాంకితము లైన శరముల
నేర్పడ లక్ష్యంబు లేయువారు
హయ మదద్విరద రథారూఢ దక్షతఁ
బ్రకటించువారును బ్రాస శక్తి
కుంత తోమర గదా కుశలత్వ మెఱిఁగించు
వారును గా నిట్లు వసుధ లోని
ఆ. రాజసుతుల తోడ రమణఁ బాండవ ధృత
రాష్ట్ర సుతులు వృద్ధ రాజు లొద్దఁ
దద్దయును ముదమునఁ దమతమ విద్యలు
మెఱసి రెల్ల జనులు మెచ్చి పొగడ.

**(అ)** ప్రశ్న: ఈ పాఠ్యభాగంలోనూ, మీరు చదివిన పాఠ్యం ఆధారంగానూ కుమారాస్త్ర విద్యా ప్రదర్శనను నన్నయ ఎట్లా వర్ణించాడో వివరించండి. [25]

**లేదా**

**(ఆ)** ప్రశ్న: మీరు చదివిన పాఠ్యం ఆధారంగా నన్నయ కవితా గుణాలను వివరించండి. [25]

© UCLES 2013

www.PapaCambridge.com

3 **దేవులపల్లి కృష్ణశాస్త్రి,** స్వేచ్ఛాగానము:

అలరు పడంతి చక్కిలిగింద పెట్టి
విరిచేడె పులకింప సరసను బాడి
మఱి యొక్క ననతోడ మంతనం బాడి
వేఱొక్క సుమకాంత ప్రీడఁ బోఁగొట్టి

క్రొందేనె సోనలఁ గ్రోలి సోలుటకుఁ
బూవు పూవునకును బోవుచునుందు;
నవ్విపోదురు గాక నాకేటి సిగ్గు?
పక్షి నయ్యేద చిన్ని ఋక్ష మయ్యేదను

మధుప మయ్యేదఁ జందమామ నయ్యేదను
మేఘ మయ్యేద వింత మెఱపు నయ్యేదను
అలరు నయ్యేదఁ గొండవాగు నయ్యేదను
పవన మయ్యేద వార్ధి భంగ మయ్యేదను

ఏలొకో యెప్పుడో యెటులనో గాని
మాయ మయ్యేద నేను మాఱిపోయెదను
నవ్విపోదురుగాక నా కేటి సిగ్గు?
నా యిచ్ఛయే గాక నా కేటి వెఱపు?

**(అ)** ప్రశ్న: ఈ పాఠ్యభాగంలోనూ, మీరు చదివిన పాఠ్యం ఆధారంగానూ కవి ప్రకటిస్తున్న ఇచ్ఛ ఎటువంటిదో వివరించండి. [25]

**లేదా**

**(ఆ)** ప్రశ్న: మీరు చదివిన పాఠ్యం ఆధారంగా కవి ఆలపిస్తున్న స్వేచ్ఛాగానాన్ని సమీక్షించండి. [25]

© UCLES 2013

www.PapaCambridge.com

## విభాగం 2

**4** **బలివాడ కాంతారావు,** పాడు కల:

**(అ)** ప్రశ్న: ఈ కథలో రచయితకు అతని చిన్నాన్న కలలో కనిపించి ఏం చెప్పాడు? ఆ కల పరిణామం ఏమిటి? -- వివరించండి. [25]

**లేదా**

**(ఆ)** ప్రశ్న: 'పాడు కల' కథ ఇతివృత్తాన్ని తెలిపి ఈ కథ ద్వారా రచయిత సమాజానికి చెప్పదలచుకున్న మానవ నైజాన్ని గురించి వివరించండి. [25]

**5** **కొడవటిగంటి కుటుంబరావు,** *చదువు:*

**(అ)** ప్రశ్న: చదువు నవలలో చిత్రించబడిన సుందరం పాత్రను పరిచయం చేయండి. [25]

**లేదా**

**(ఆ)** ప్రశ్న: చదువు నవలలో చిత్రించబడిన మధ్య తరగతి కుటుంబ జీవితాన్ని పరిచయం చేయండి. [25]

**6** **ఇందిరా పార్థసారథి,** *కథ చెప్పిన నిజం:*

**(అ)** ప్రశ్న: ఈ నాటకంలో వాసంతి పాత్ర చిత్రణను గురించి రాయండి. [25]

**లేదా**

**(ఆ)** ప్రశ్న: *కథ చెప్పిన నిజం* నాటకంలో చిత్రించబడిన సగటు మానవుని ఆలోచనా విధానాన్ని వివరించండి. [25]

© UCLES 2013

BLANK PAGE

www.PapaCambridge.com

© UCLES 2013

**BLANK PAGE**

www.PapaCambridge.com

© UCLES 2013

**BLANK PAGE**

www.PapaCambridge.com

Permission to reproduce items where third-party owned material protected by copyright is included has been sought and cleared where possible. Every reasonable effort has been made by the publisher (UCLES) to trace copyright holders, but if any items requiring clearance have unwittingly been included, the publisher will be pleased to make amends at the earliest possible opportunity.

University of Cambridge International Examinations is part of the Cambridge Assessment Group. Cambridge Assessment is the brand name of University of Cambridge Local Examinations Syndicate (UCLES), which is itself a department of the University of Cambridge.

© UCLES 2013